
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 29 | సోమవారం 2 ఫిబ్రవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-



## తమ మాటల్ని వినలేదు.. తమను అవమానించారు

- ఢిల్లీలో మమత.. ఈసీపై తీవ్ర ఆరోపణలు
- 'సర్' పొంతన లేనిది. తప్పుల తడకగా ఉంది, అసంబద్ధమైనది
- ఈ ఎన్ఆర్సీ కారణంగా బీఎల్ఓలతో సహా 150 మందికి పైగా మరణించారు.
- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ



## ఉపాధి హామీ చట్టంలో ఉపాధికి గ్యారంటీ

- కొత్త చట్టంలో అధికార కేంద్రీకరణకు గ్యారంటీ
- సరిగ్గా 20 ఏళ్ల క్రితం ఉపాధి హామీ పథకం అమల్లోకి
- ఆ పథకం వల్లే గ్రామీణుల వలసలు తగ్గుముఖం
- ఇప్పటివరకు 180 కోట్ల పనిదినాల కల్పన
- కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్

## హింసను ప్రేరేపించేందుకు

# వైఎస్సార్సీపీ కుట్ర

- వారి ట్రాప్‌లో పడొద్దు: చంద్రబాబు
- పార్టీ ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- అధికారం కోల్పోయామనే అసహనంతో వైఎస్సార్సీపీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజం
- వైఎస్సార్సీపీ ట్రాప్‌లో పడకుండా జాగ్రత్త తీసుకోవాలని సీనియర్ నేతలకు సూచన
- హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు పన్నుతోంది
- అధికారం కోల్పోయామనే అసహనంతోనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది
- అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు పన్నుతోందని, వారి ట్రాప్‌లో పడొద్దని సీఎం చంద్రబాబు తెలుగుదేశం పార్టీ శ్రేణులకు సూచించారు. మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో సోమవారం సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంబటి రాంబాబు, జోగి రమేష్ బూతు మాటలపై టీడీపీ శ్రేణుల నిరసనలు ఉద్రిక్తతకు దారితీసిన నేపథ్యంలో తెలుగుదేశం సీనియర్ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైఎస్సార్సీపీ కుట్రలు పన్నుతోందని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. అధికారం కోల్పోయామనే అసహనంతో ఆ పార్టీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, వారు చేసిన పాపాల నుంచి పక్కదారి పట్టించాలని చూస్తున్నారని సీఎం దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ ట్రాప్‌లో మనవాళ్లు పడకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. కార్యకర్తలు - మిగతా3లో



### జోగి తప్పులు చేస్తూ కులం కార్డు తీయడం

# హేయమైన చర్య

- మంత్రి అనగాని సత్యప్రసాద్
- అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఉద్దేశపూర్వకంగా తప్పులు చేస్తూ కులం కార్డులు తీయడం హేయమైన చర్య
- బూతులు మాట్లాడే అలాంటి వారికి కులాలు వర్తించవు
- రాష్ట్రానికి మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉంది

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాష్ట్రాన్ని పట్టి పీడించే వైరస్‌లా వైకాపా మారిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఉద్దేశపూర్వకంగా తప్పులు చేస్తూ కులం కార్డులు తీయడం హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బూతులు మాట్లాడే అలాంటి వారికి - మిగతా3లో

## జోగి రమేష్ ఇంటిని పరిశీలించిన వైసీపీ నేతలు

**(అంకుశం, విజయవాడ, ఫిబ్రవరి 2):**

ఇబ్రహీంపట్నంలో మాజీ మంత్రి జోగి రమేష్ నివాసంపై టీడీపీ గూండాలు చేసిన దాడిని ఖండిస్తూ వైయస్ఆర్‌సీపీ నేతలు భారీగా ఆయన ఇంటికి చేరుకున్నారు. దాడిలో ధ్వంసమైన జోగి రమేష్ ఇంటిని పరిశీలించి, ఆయనను వైయస్ఆర్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రి విశ్వరూప్ , మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు, ఎన్టీఆర్ జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ , మాజీ ఎంపీలు మోదుగుల వేణుగోపాలరెడ్డి , మార్గాని భరత్ , మాజీ మంత్రులు గుడివాడ అమర్‌నాథ్ , మేరుగ నాగార్జున , మాజీ ఎమ్మెల్యేలు వేలంపల్లి శ్రీనివాస్ , మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి , జగ్గయ్యపేట వైయస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి తన్నీరు నాగేశ్వరరావు , తిరువూరు ఇన్‌చార్జి స్వామిదాసు,గౌతంరెడ్డి, రవిచంద్ర తదితరులు పరామర్శించారు. టీడీపీ గూండాల దాడిలో ఇల్లు పూర్తిగా ధ్వంసమైందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా పాలక కూటమి వ్యవహరిస్తోందని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతులను అణచివేయాలనే ఉద్దేశంతోనే ఇటువంటి దాడులు జరుగుతున్నాయని వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, దాడికి బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, జోగి రమేష్ కుటుంబానికి పూర్తి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, పోలీసుల వైఫల్యమే ఇటువంటి దాడులకు కారణమని విమర్శించారు. వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని జోగి రమేష్‌కు అండగా నిలుస్తూ సంఘీభావం తెలిపారు.



## వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాన్ని

# తిప్పికొట్టాలి




- 'తప్పుడు ప్రచారాన్ని ఎందుకు తిప్పికొట్టడం లేదు'
- జనసేన నేతలపై పవన్ కల్యాణ్ ఆగ్రహం
- లడ్డూ ప్రసాదంపై జనసేన నేతలు మాట్లాడటం లేదని పవన్ ఆగ్రహం
- వైఎస్సార్సీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎందుకు తిప్పికొట్టడం లేదన్న పవన్
- మహిళల విషయంలో పార్టీ శ్రేణులు జాగ్రత్తగా ఉండాలని సూచన

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

జనసేన కార్యవర్గ సమావేశంలో పార్టీ నేతలపై అధినేత పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఇంత జరుగుతున్నా చాలామంది మాట్లాడటంలేదని మండిపడ్డారు. వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాన్ని ఎందుకు తిప్పి కొట్టడం లేదని నేతలను ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ నేతల ట్రాప్‌లో పడొద్దని నేతలను పవన్ హెచ్చరించారు. మహిళల విషయాలలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఆడపిల్లలకు తమ చేయి తగిలినా రేప్ చేశారని ప్రచారం చేస్తారన్నారు. అన్నింటికీ తానే మాట్లాడితే ఇక ఎమ్మెల్యేలు, మంత్రులు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు ఎందుకని - మిగతా3లో



### తమ టీవీకే పార్టీయే

## టాప్ ఇంజిన్

- ఒకటి డబ్బా ఇంజిన్.. ఇంకోటి రిపేర్ ఇంజిన్..
- బీజేపీ, డీఎంకేలపై విజయ్ ఫైర్
- "అప్పట్లో ప్రజల కన్నీళ్లు తుడిచేందుకే నటుడు ఎంజీఆర్.. ఏఐఏడీఎంకేను స్థాపించారు. ఇప్పుడు మళ్లీ ప్రజలు కన్నీళ్లలో ఉన్నారు
- మేం కూడా ప్రజల కన్నీళ్లు తుడుస్తాం
- అన్నీ పొత్తులో ఉండే పార్టీలే

## జనం ముంగిట

# జల సిరి

- జల జీవన్ మిషన్ గడువు పెంపుతో రాష్ట్రానికి ఊరట
- 18 నెలలుగా జేజేఎం కార్యక్రమాన్ని గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వం
- తాగునీరు అందించేలా రూ.84,500 కోట్లతో సమగ్ర నివేదిక
- తాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి మార్గం సుగమం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

జల జీవన్ మిషన్(జేజేఎం) కార్యక్రమం అమలు గడువు 2028 వరకు పొడిగించడంతో రాష్ట్రంలో వివిధ దశల్లో ఉన్న పెండింగ్ తాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి మార్గం సుగమం కానుంది. వీటికి కేంద్రం వాటా నిధులు రాబట్టే అవకాశం కూడా కలిగింది. నదులు, జలాశయాల నుంచి నీరు సేకరించి ప్రజలకు అందించేలా రూ.70 వేల కోట్ల అంచనాలతో ప్రతిపాదించిన పనులను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్ర ఆమోదానికి పంపింది. ఈ ప్రయత్నాలు కూడా కొలిక్కి రానున్నాయి. వైఎస్సార్సీపీ ప్రభుత్వం జల జీవన్ మిషన్‌కు రాష్ట్ర వాటా నిధులు సమకూర్చకుండా ఈ కార్యక్రమాన్ని భ్రష్టుపట్టించింది. కేంద్రం అప్పట్లో రాష్ట్రంలో సుమారు రూ.27 వేల కోట్ల పనులకు అనుమతులిచ్చినా, - మిగతా3లో



## పక్కా ప్లాన్ ప్రకారమే ఇంటిపై దాడి

### మాజీ మంత్రి అంబటి రాంబాబు కుమార్తె మౌనిక ఆగ్రహం

**(అంకుశం, గుంటూరు, ఫిబ్రవరి 2):**

తమపై పక్కా ప్లాన్ ప్రకారమే మా ఇంటిపై కర్రలు, రాడ్లతో దాడి చేశారని మాజీ మంత్రి అంబటి రాంబాబు కుమార్తె మౌనిక ఆరోపించారు. కాపు కుల ప్రస్తావన తెస్తూ లకారాలు జోడించి తీవ్రమైన పదజాలంతో దాడులకు పాల్పడినట్టు కన్నీటి పర్యంతమయ్యారు. ఇంత నీచమైన రాజకీయాలు ఎప్పుడూ చూడలేదు అని మండిపడ్డారు. అక్కడే ఉండి కూడా పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారి తీవ్ర ఆరోపణలు - మిగతా2లో

# జనం ముంగిట జల సిరి

-మొదటిపేజీ తరువాయి

ఐదు సంవత్సరాల వ్యవధిలో గత ప్రభుత్వం కేవలం రూ.4 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేయగలిగింది. రాష్ట్ర వాటా నిధులివ్వని కారణంగా మిగిలిన పనులన్నీ అసంపూర్తిగా నిలిచిపోయాయి. రాష్ట్ర వాటా నిధులు సరిగా కేటాయించకపోగా, కేంద్ర నిధులనూ ఇతర అవసరాలకు వాడేసుకుంది. దీంతో రాష్ట్రంలో 64.78 లక్షలకు పైగా ఇళ్లకు కుళాయిల ద్వారా 2024 నాటికి తాగునీటి సౌకర్యం కల్పించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదు. ఇచ్చిన కొద్దిపాటి కుళాయిల ద్వారా నీరు సరిగా సరఫరా చేయలేకపోయింది.



**ఫలితాలిచ్చిన సంప్రదింపులు**

గత 18 నెలలుగా జల జీవన్ మిషన్ కార్యక్రమాన్ని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం యత్నిస్తోంది. ఇందుకోసం 40 వేల పాత పనులను రద్దు చేసి, కొత్త పనులు ప్రతిపాదించింది. 2024 మార్చి తరువాత పథకంలో కొత్త పనులకు, సవరించిన పనులకు కేంద్రం అనుమతులు నిలిపివేసింది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని ఒప్పించి, నిధులు మంజూరు చేయించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. బోర్ల నుంచి కాకుండా నేరుగా జలాశయాల నుంచి నీరు సేకరించి అన్ని సీజన్లలోనూ ప్రజలకు నిరంతరం తాగునీరు అందించేలా దాదాపు రూ.84,500 కోట్లతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లు కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపింది. కేంద్ర జల్‌శక్తి మంత్రిని దిల్లీలో కలిసి పథకం పునర్వ్యవస్థీకరణ ప్రాధాన్యం వివరించారు. 2024-25వ సంవత్సరంతో ముగిసిన జేజేఎం(జల జీవన్ మిషన్) గడువు పెంచాలని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈలోగా కేంద్రం మొదట అనుమతించిన సుమారు రూ.27 వేల కోట్ల ప్రాజెక్టులను పూర్తి చేయడానికి చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో జేజేఎం(జల జీవన్ మిషన్) గడువు 2028వ సంవత్సరం వరకు పొడిగిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ఆదివారం (01-02-26) ప్రకటించడం రాష్ట్రానికి ఊరట కలిగించింది.

**పనుల పూర్తికి ప్రణాళికలు**

పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.23 వేల కోట్ల ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా కేంద్రం వాటా కింద రాష్ట్రానికి 50 శాతం వరకు నిధులు రానున్నాయి. రాష్ట్ర వాటా నిధుల కోసం జాతీయ ఆర్థిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి బ్యాంకు నుంచి ప్రభుత్వం రూ.10 వేల కోట్ల వరకు రుణం తీసుకుంటోంది. దానికి మరో రూ.3 వేల కోట్లు కలిపి మొత్తం దాదాపు రూ.13 వేల కోట్లు తీసుకోవాలని ఇటీవల నిర్ణయించింది. 2028వ సంవత్సరంలోగా పెండింగ్ పనులు పూర్తి చేయించి గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి కనెక్షన్లు అందించనున్నారు.

**2028 నాటికి 95.53 లక్షల ఇళ్లకు రక్షిత నీరు**

రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకంలో ప్రతిపాదించిన పనులన్నీ పూర్తి చేస్తే 2028 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు మాత్రం శాశ్వత పరిష్కారం చూపొచ్చు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దాదాపు 95.53 లక్షల ఇళ్లలో 70.44 లక్షల ఇళ్లకు నేరుగా కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. వచ్చే రెండు సంవత్సరాల్లో మిగిలిన 20.09 లక్షల ఇళ్లకు కనెక్షన్లు ఇచ్చి మొత్తం 95.53 లక్షల కుళాయిల ద్వారా రోజూ నీరందించనున్నారు.

# పక్కా ప్లాన్ ప్రకారమే ఇంటిపై దాడి

-మొదటిపేజీ తరువాయి

గుప్పించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు కుమార్తె మౌనిక సోమవారం గుంటూరులో మీడియాతో మాట్లాడుతూ..'మహిళలపై దాడులను హోంమంత్రి అనిత సమర్థిస్తారా?. కాపు మహిళలైన మాపై కూడా దాడులు చేశారు. బండబూతులు తిడుతూ లకారాలతో మాపై దాడులకు పాల్పడ్డారు. తాను అన్నది చంద్రబాబును కాదని మా నాన్న క్లియర్‌గా చెప్పారు. గతంలో చంద్రబాబు కూడా వైయస్ జగన్‌ను అనేక సార్లు అనరాని మాటలు అన్నారు. ఎమ్మెల్యే గల్లా మాధవికి ఏ నైతిక విలువలు ఉన్నాయి?. తాగుబోతులను మాపై ఉసిగొల్పారు. మా నాన్నకు 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది. ఆయన అలా మట్లాడినందుకు క్షమాపణ కూడా చెప్పారు. ఇంత నీచమైన రాజకీయాలు ఎప్పుడూ చూడలేదు. ఎనిమిది గంటల పాటు మా ఇంటిపై టీడీపీ గూండాలు దాడులకు పాల్పడ్డారు. పోలీసు వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి మాపై దాడులు చేశారు. మహిళల క్షేమం గురించి మాట్లాడే పవన్ కల్యాణ్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారు?. మా ఫిర్యాదులను పోలీసులు తీసుకోవడం లేదు. టీడీపీ గూండాలను కంట్రోల్ చేస్తున్నట్టు పోలీసులు యాక్షన్ చేశారు అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

రెండు రోజులుగా మాపై దాడి జరుగుతుంది. లడ్డుపై వేసిన పోస్టర్లు చింపడానికి రాంబాబు వెళ్ళలేదు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజ కోసం వెళ్లారు. గుడి నుంచి ఇంటికి వస్తుంటే రాంబాబుపై కర్రలు, రాళ్లతో దాడి చేశారు. అసభ్యకరమైనపై భాషతో కారుపై దాడి చేశారు. ఒక మహిళ మాట్లాడిన మాటలు చూడండి ఆయన్ను రెచ్చగొట్టారు. దీంతో రాంబాబు మాట్లాడిన మాటలు తప్పు అని ఆయనే మీడియా సమావేశం పెట్టి చెప్పారు. అంత దమ్ము ఎవరికి ఉంటుంది. ఇక్కడే ఉంటాను అని చెప్పిన తర్వాత ఆయనపై దాడి చేశారు. కేవలం ఆడవాళ్ళు మాత్రమే ఉన్న ఇంటిపై ఎలా దాడి చేస్తారు. హోంమంత్రి అనిత సమాధానం చెప్పాలి. మేము వైఎస్సార్‌సీపీ అని అధికారంలో లేమని మాపై దాడి చేశారు. దేవుడి లడ్డూ గురించి మాట్లాడారని మా ఇంటిపై దాడి చేశారు. గల్లా మాధవికి కుటుంబం ఉంది. మీకు కుటుంబం ఉంది కదా?. కొంతమంది మిమ్మల్ని పావుగా వాడుకుంటున్నారు. మిమ్మల్ని బలి పశువును చేస్తున్నారు. మీ అత్మ సాక్షికే వదిలేస్తున్నాను. రాంబాబు దేని గురించి భయపడరు. మహిళా హోంమంత్రి ఉన్న రాష్ట్రంలో మహిళలను ఉపయోగించి, మహిళలపై దాడి చేస్తున్నారు. రాంబాబు గారిని స్టేషన్‌లో చాలా ఇబ్బంది పెట్టారు. ఇంకా ఆటవికంగా ఉన్నామని నిరూపించారు. కేంద్రమంత్రి పెమ్మసాని ఒక డాక్టర్.. ఆయన వ్యాఖ్యలను ఖండిస్తున్నాను. సినిమా చూపించడం అంటే మహిళలపై దాడి చేయడమా?. దీనికి పెమ్మసాని భార్య అను సమాధానం చెప్పాలి. మా భద్రత గురించి మా నాన్న ఆందోళన చెంది ఉంటారు. గల్లా మాధవి డైరెక్షన్‌తోనే మాపై దాడి చేశారు అని చెప్పుకొచ్చారు.

# రాష్ట్రాన్ని రావణకాష్టంలా చేస్తున్నారు

**ఏపీ ఏ ఒక్కరి సొత్తు కాదు..**

**ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే పరస్పర దూషణలు, దాడులు**

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**



**అంకుశం న్యూస్ విజయవాడ ఫిబ్రవరి 2** రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చొద్దని; ఏపీలో ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే విధంగా టిడిపి, వైసిపి పార్టీలు పరస్పర దూషణలు, దాడులకు తెగబడుతున్నాయిని: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చంద్రబాబు నాయుడు, వైఎస్ జగన్మోహన్రెడ్డి, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ సొత్తుకాదని, ప్రజల ఆస్తియనేది అధికార, ప్రతిపక్షాలు గ్రహించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య టిడిపి, వైసిపిలకు హితవు పలికారు..

ఈ మేరకు ఈశ్వరయ్య నేడొక ప్రకటన విడుదల చేశారు. మహనీయులు పరిపాలించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పేరుకు మచ్చతెచ్చే విధంగా ఏపీలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల జరిగిన ఘటనలు చూస్తుంటే ప్రజాస్వామ్యం తలదించుకునే పరిస్థితి ఏర్పడుతోంది. ప్రజా సమస్యల్ని గాలికొదిలేసి కనీస అవగాహన లేకుండా తిరుపతి లడ్డూ వంటి ఆధ్యాత్మిక అంశాన్ని రాజకీయ అస్త్రంగా మార్చి, పరస్పర దూషణలకు పాల్పడడం ఆయా నేతల అవివేకానికి నిదర్శనం. వైసిపి, టిడిపి, రెండు పార్టీలు సిగ్గుపడాల్సిన విషయం. తమ వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను కప్పిపుచ్చేందుకు రాష్ట్రాన్ని ఆరాచకాల అడ్డాగా మార్చేందుకు ప్రయత్నం చేయడం శోచనీయం.

హుందాతనాన్ని కోల్పోయి వైసివి నేతలు అంబటి రాంబాబు, జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలతో టిడిపి శ్రేణులు సంయమనం కోల్పోయి ప్రవర్తించడంతో జరిగిన పరిణామాలు విచారకరం. ఇళ్ల మీద, కార్యాలయాల మీద దాడులు, మహిళలు ఉన్నప్పటికీ గంటల తరబడి నిర్బంధించడం చూస్తే గత వైసిపి పాలనకు, నేటి చంద్రబాబు పాలనకు మధ్య ఎలాంటి తేడా లేదనేది అర్థమవుతోంది. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు నాడూ, నేడూ ప్రేక్షకపాత్ర వహించడం చట్టంపట్ల ప్రజలకున్న గౌరవాన్ని తగ్గిస్తుంది. ఎవరు అధికారంలోకి వస్తే వారు తమ అజెండాతో, వ్యక్తిగత కక్షలతో హింసకు పాల్పడితే ప్రజాస్వామ్యానికి విలువ ఎక్కడుంటుందని ప్రశ్నిస్తున్నాం. అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య అన్నారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రౌడీ దర్బారు కాదు. ఇది ఏ ఒక్కరి వ్యక్తిగత జాగీరు కాదు. ఇది ఆరు కోట్ల ప్రజల ఆస్తియనేది అధికార, ప్రతిపక్ష పార్టీలు గ్రహించాలి. రాష్ట్రంలో ప్రజలెదుర్కొంటున్న సమస్యలను పక్కనపెట్టి పరస్పర నిందారోపణలు, దూషణలతోనే టిడిపి, వైసిపి పార్టీలు కాలం వెళ్లబుచ్చడం సరైందికాదు. రాజకీయాల్లో హుందాతనంగా వ్యవహరించాల్సిందిపోయి వ్యక్తిగత దూషణలు, మహిళలను అవమానకరంగా మాట్లాడడం, పగ ప్రతీకారాలు, దాడులు, ప్రతి దాడులకు ఆస్కారమివ్వడం విచారకరం, అధికార తెలుగుదేశం, విపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీల వైఖరి ప్రజాస్వామిక వ్యవస్థకు తూట్లుపొడుస్తున్నది. అని ఈశ్వరయ్య ధ్వజమెత్తరు

రాష్ట్రంలోని నిరుద్యోగం, నిరక్షరాస్యత, విద్య, వైద్యం, వ్యవసాయరంగ సంక్షోభం, రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు, కార్మిక హక్కుల పరిరక్షణ, రాష్ట్రాభివృద్ధి వంటి పలు సమస్యల గురించి చర్చించి పరిష్కార మార్గాలు అన్వేషించాల్సిన వైసిపి, టిడిపిలు ప్రజల దృష్టిని మళ్లించేందుకు, హింసాత్మక రాజకీయ పద్ధతులను అవలంభించడం దుర్మార్గం. గతంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు కూడా తెలుగుదేశం నేతలకు వ్యతిరేకంగా దూషణలు, దాడులు చేయగా: ప్రస్తుతం అధికారంలోని కూటమి ప్రభుత్వం అదే వైఖరిని అవలంభిస్తున్నది. మొత్తానికి బూర్జువా పార్టీలుగా రాష్ట్రాన్ని పరిపాలించిన వైసిపి, టిడిపిలు దొందూ... దొందే... అన్నట్లుగా ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో అధికారం, పాలకుల మార్పు తప్ప పాలనా విధానంలో ఎలాంటి మార్పు లేదని స్పష్టమవుతోంది. అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య అన్నారు

# టీటీడీ ఈవో అనిల్ సింఘాల్ బదిలీ, నెక్ట్స్ ఏంటీ?

**తిరుమల :** తిరుమల లడ్డూ కల్తీ అంశంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏపీ ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేసింది. ఆయన స్థానంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి కార్యాలయం ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఈవోగా అదనపు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన అనిల్ కుమార్ సింఘాల్‌ను సాధారణ పరిపాలన శాఖలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉత్తర్వులలో ఆదేశించారు.అనిల్ కుమార్ సింఘాల్ 1993 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అధికారి. గతంలోనూ ఆయన టీటీడీ ఈవోగా సుదీర్ఘ కాలం పనిచేశారు. 2017 మే 6 నుండి 2020 అక్టోబర్ 4 వరకు మొదటి విడతలో టీడీపీ, వైసీపీ హయాంలో టీటీడీ ఈవోగా బాధ్యతలు నిర్వహించారు. కేంద్ర సర్వీసులో ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఆయనను రెండోసారి టీటీడీ ఈవోగా నియమించడంతో గత ఏడాది సెప్టెంబర్‌లో అనిల్ సింఘాల్ మళ్లీ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో టీటీడీ పాలనలో కొత్త మార్పులు చోటుచేసుకోనున్నాయి. గతంలో ఆయన టీటీడీ ఈవోగా చేయడం, ఆ సమయంలో లడ్డూ కల్తీ ఆరోపణలతో అనిల్

## హింసను ప్రేరేపించేందుకు వైఎస్సార్సీపీ కుట్ర

-మొదటిపేజీ తరువాయి

సంయమనం పాటించేలా సీనియర్ మంత్రులు, నేతలు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ ట్రాప్‌లో పడొద్దన్న సీఎం: రాష్ట్రానికి ఎక్కువగా పెట్టుబడులను సాధించి అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా అని సీఎం చంద్రబాబు మంత్రులకు తేల్చి చెప్పారు. దీనిని చెడగొట్టేందుకు వైఎస్సార్సీపీ శతవిధాలా యత్నిస్తోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తప్పు చేసిన ప్రతీ ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని సీఎం హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైఎస్సార్సీపీ ట్రాప్‌లో పడొద్దని హితవు పలికారు. పార్టీ సిద్ధాంతాలు ప్రజల మేలు కోసమే అనేది క్యాడర్ కు స్పష్టం చేయాలని నేతలను ఆదేశించారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులతో పుట్టిన వైఎస్సార్సీపీ ట్రాప్‌లో పడితే వారికీ మనకూ తేడా ఉండదని సీఎం చంద్రబాబు వివరించారు. పార్టీ సీనియర్ నేతలు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మన పార్టీ సిద్దాంతాలు ప్రజల మేలు కోసమే అనేది క్యాడర్‌కు స్పష్టం చేయాలని ఆదేశించారు

**చేసిన పాపాలు కప్పిపుచ్చుకునేందుకే**

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైఎస్సార్సీపీ అడ్డంగా దొరికిపోయిందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని చీదరించుకుంటున్నారని తెలియజేశారు. చేసిన పాపాలను దారి మళ్లించాలనేది వైఎస్సార్సీపీ కుట్ర అని, పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా అని గుర్తు చేశారు. కానీ అది వైఎస్సార్సీపీ నేతలకు నచ్చడం లేదని, అందుకే అడ్డుకునేందుకు నానావిధాలా కుట్రలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**అదే వైఎస్సార్సీపీ లక్ష్యం**

రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకే వైఎస్సార్సీపీ నేతలంతా బూతు పురాణం ఎత్తుకున్నారని కార్యకర్తల టెలీకాన్ఫరెన్స్‌లో నేతలు పల్లా శ్రీనివాసరావు, అచ్చెన్నాయుడులు స్పష్టం చేశారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైఎస్సార్సీపీ అడ్డంగా బుక్ అయిందని ఆక్షేపించారు. రాష్ట్ర ప్రజలంతా వైఎస్సార్సీపీని చీదరించుకుంటున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. లడ్డూ కల్తీ వ్యవహారాన్ని డైవర్ట్ చేయడానికే వైఎస్సార్సీపీ నేతలు బూతులు మాట్లాడుతున్నారన్న నేతలు, వైఎస్సార్సీపీ ట్రాప్‌లో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు పడకూడదని సూచించారు. గత 20 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని వివరించారు. అన్ని వర్గాల వారు కూటమి పాలనపై సంతోషంగా ఉన్నారని మంత్రులు తెలిపారు. పెట్టుబడుదారులు పెద్ద ఎత్తున రాష్ట్రానికి వస్తున్నారని వెల్లడించారు. వైఎస్సార్సీపీ నేతలు ఇక చేసేదేమీ లేక బూతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కార్యకర్తలను కావాలనే రెచ్చగొట్టి లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అలజడులు చూసి ఏపీకి ఎవరూ రాకుండా చేయాలన్నది వైఎస్సార్సీపీ నేతల కుట్రని నేతలు దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ కవ్వింపు చర్యల పట్ల అంతా అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పల్లా శ్రీనివాసరావు, అచ్చెన్నాయుడులు సూచించారు.

## వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి

-మొదటిపేజీ తరువాయి

ప్రశ్నించారు. నేతలను వారి కుటుంబ సభ్యులను ఇష్టం వచ్చినట్టు మాట్లాడతారని జాగ్రత్తగా ఉండాలని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. సిద్ధాంత, సబ్జెక్ట్ పరంగా మాట్లాడాలని సూచించారు. త్వరలో 32 మందితో క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు చేస్తామన్న పవన్ జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీలో మార్పులు చేస్తామన్నారు. వ్యక్తిగత వ్యవహారాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, తమ వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని పవన్ అన్నారు. శాంతి భద్రతల సమస్యలు రాకుండా చూడాలన్న అధినేత భౌతిక దాడులు జనసేన విధానం కాదన్నారు. విమర్శలకు విషయంతోనే సమాధానం చెబుదామన్న పవన్ మంగళగిరిలోని జఖ కన్వెన్షన్‌లో నిర్వహించిన కార్యవర్గ సమావేశాన్ని కొనసాగించాలని ాూజ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌కు చెప్పి అక్కడినుంచి వెళ్లిపోయారు.

"వైఎస్సార్సీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎందుకు తిప్పికొట్టడం లేదు. మహిళల విషయంలో పార్టీ శ్రేణులు జాగ్రత్తగా ఉండాలి. మహిళలకు మీ చేయి తగిలినా రేప్ చేశారని వైసీపీ నేతలు ప్రచారం చేస్తారు. వైఎస్సార్సీపీ నేతల ట్రాప్‌లో చిక్కుకోవద్దు. అన్నింటికీ నేనే మాట్లాడితే ఎమ్మెల్యేలు, మంత్రులు ఉన్నది ఎందుకు? జనసేన నేతలు మాత్రం సిద్ధాంతపరంగా, సబ్జెక్ట్ పరంగా మాట్లాడాలి. త్వరలో 32 మందితో క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు చేస్తాం."

వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి

శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీని ప్రజలకు వివరించి వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని జనసేన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానించినట్లు ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. చుక్క పాలు లేకుండా నెయ్యి సరఫరా చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన వైఎస్సార్సీపీ నేతలు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దీనిపై జనసేన నేతలు బాధ్యత తీసుకుని ఖండించాలన్నారు. జనసేనాూజని పునర్ వ్యవస్థీకరించటం, 32 మందితో క్రమశిక్షణా కమిటి, సభ్యత్వ నమోదు కోసం ప్రత్యేక కమిటిని ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించామన్నారు. కేంద్ర బడ్జెట్‌ను స్వాగతిస్తూ మరో తీర్మానం చేసినట్లు మనోహర్ చెప్పారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ విషయం సమావేశంలో చర్చకు వచ్చిందని త్రిసభ్య కమిటీ నివేదిక ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. వ్యక్తిగత విషయాలతో పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా ఎవరూ ప్రవర్తించవద్దని పవన్ గట్టిగా ఆదేశించినట్లు మనోహర్ చెప్పారు. ఓటు రాజకీయాల కోసం ప్రజల్లో చీలిక తెచ్చేందుకు వైఎస్సార్సీపీ ప్రయత్నిస్తోందని, ఆ ఉచ్చులో పడొద్దని జనసేన నేతలకు స్పష్టం చేశారు.

## జోగి తప్పులు చేస్తూ కులం కార్డు తీయడం హేయమైన చర్య

-మొదటిపేజీ తరువాయి

కులాలు వర్తించవన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనగాని మాట్లాడారు. తిరుమల లడ్డూలో కల్తీ జరగలేదంటూ సిట్ నివేదికలో ఎక్కడా పేర్కొనలేదని మంత్రి చెప్పారు. రాష్ట్రానికి మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉందని.. దాని నుంచి దష్టి మళ్లించేలా వైకాపా కుట్రలు ఉన్నాయని విమర్శించారు. ఏ పార్టీకి చెందిన వారైనా ఇళ్లపైకి వెళ్లి దాడులు చేయడం తగదన్నారు. అలాంటి సంస్కృతి తెదేపాది కాదని సీఎం చంద్రబాబు చెప్పారన్నారు. అభివద్ధిని అడ్డుకోవాలని ఎవరు చూసినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని హెచ్చరించారు. వైకాపా నేతల భాషను ప్రజలు అసహ్యించుకుంటురన్నారని చెప్పారు.

## ఫిబ్రవరిలో గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపన

**విశాఖపట్టణం :** విశాఖలో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు శంకుస్థాపనకు ముహూర్తం ఫిక్స్ అయింది. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు రంగం సిద్ధమయింది. భీమిలి నియోజకవర్గం పరిధిలోని ఆనందపురం మండలం తర్లు వాడలో 308 ఎకరాల భూమిని సిద్ధం చేసి త్వరలో గూగుల్ సంస్థకు అప్పగించనున్నారు. దాదాపు రైతుల భూములకు పరిహారం చెల్లింపులు పూర్తయ్యాయి. సింహాచలం భూముల కేటాయింపునకు సంబంధించిన ఫైలు రాష్ట్ర ప్రభుత్వానికి చేరింది. బెంగళూరుకు చెందిన ఆర్ఎం జెడ్ కార్పొరేషన్ విశాఖలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వంతో ఇదివరకే ఒప్పందం చేసుకుంది. అయితే తాజాగా ఆ సంస్థ శంకుస్థాపనకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. ఫిబ్రవరిలోనే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించి శంకుస్థాపన ఉంటుందని విశాఖ జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రకటించారు. ఈ మేరకు సంబంధిత సంస్థ సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు..ఆసియాలోని అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుంది. కొద్ది నెలల కిందట ఏపీ ప్రభుత్వంతో గూగుల్ ఒప్పందం చేసుకుంది. అప్పటినుంచి రంగంలోకి దిగింది ఏపీ ప్రభుత్వం. ముఖ్యంగా భూముల సేకరణకు సంబంధించి వేగవంతం చేసింది. ఆనందపురం మండలం తర్లువాడ పరిసరాల్లో 308 ఎకరాల భూమిని సిద్ధం చేసింది. త్వరలో ఏపీఐఐసీ ద్వారా గూగుల్ కు ఆ భూములను అప్పగించునుంది.


# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## – : జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్

**అంకుశం న్యూస్ అనంతపురం, ఫిబ్రవరి 02 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ స్వీకరించారు. అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఇంచార్జి డిఆర్ఓ రామ్మోహన్, ఆర్డీఓలు కేశవనాయుడు, ఏబీవీఎస్బి శ్రీనివాస్, వసంతబాబు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 525 అర్జీలను జిల్లా ఇంచార్జి కలెక్టర్ స్వీకరించారు.

– ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. నాణ్యతగా అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. రీఓపెన్ అయిన అర్జీలను గడువు తీరకముందే పరిష్కరించాలన్నారు. అర్జీదారులతో అధికారులు స్వయంగా, మంచిగా మాట్లాడాలన్నారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఏలు పెండింగ్ ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. గడువు తీరిన అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదన్నారు. యూనిఫైడ్ పబ్లిక్ సర్వే,





అక్షర ఆంధ్ర సర్వేని చేపట్టాలని, జిల్లా వెనుకబడకుండా సర్వేపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ సారించాలన్నారు. ఫిబ్రవరి నెలలో పంపిణీ చేసే పట్టాదారు పాసుపుస్తకాలు 5,681 చేయాల్సి ఉంటే 5,174 వచ్చాయని, వాటిని షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహించి పంపిణీ చేయాలన్నారు. ఇవ్వలేని వారికి ఎందుకు ఇవ్వలేకపోతున్నామో ఖచ్చితంగా తెలపాలన్నారు. ఎవరికి రాలేదో వారికి వచ్చే నెల ఇచ్చే అవకాశం ఉంటుందని, అప్పుడు గ్రామ సభలు పెట్టి ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి తిమ్మప్ప, జిల్లా వ్యవసాయ అధికారి రవి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, హౌసింగ్ పిడి శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిపిఓ నాగరాజునాయుడు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, ఎల్డిఎం నరేష్ రెడ్డి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డిసిఓ అరుణకుమారి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డ్వామా పిడి సలీమ్ భాష, డీఈవో ప్రసాద్ బాబు, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్, ఎస్సి కార్పొరేషన్ ఈడి కుముద, జిల్లా రిజిస్టర్ భార్గవ్, పీఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, చేనేత జౌళి శాఖ ఎడి వరప్రసాద్, సర్వే ఏడి రూప్ల నాయక్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి నిధుల క్రెడిట్ సీఎం చంద్రబాబుదే

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- కేంద్ర బడ్జెట్ లో ఏపీకి ప్రాధాన్య
- చేనేత, జౌళి రంగానికి ఎంతో మేలు
- రాయలసీమలోనూ 'బుల్లెట్' పరుగులు

**అంకుశం ప్రతినిధి పెనుకొండ/శ్రీసత్యసాయి : ఫిబ్రవరి 2**

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో ఏపీకి ప్రాధాన్యమిస్తూ నిధులు కేటాయింపు క్రెడిట్ అంతా సీఎం చంద్రబాబుదేనని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. బడ్జెట్ లో ఏపీకి ప్రాధాన్యంపై తరుచూ ఢిల్లీ వెళ్లి పీఎం నరేంద్రమోడిని, ఇతర కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి నిధులు రాబట్టారన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల వారికీ అనుకూలమైనదని కొనియాడారు. ముఖ్యంగా ఉద్యోగులకు ఆదాయ పన్ను శాతం స్లాబ్ రేటు పెంపుదల ఎంతో మేలు కలుగుతోందన్నారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. కేంద్ర ఆర్థిక శాఖ



మంత్రి నిర్మలా సీతారామన్ తొమ్మిదో పర్యాయం బడ్జెట్ ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. బడ్జెట్ లో బాలికా విద్యకు, వ్యవసాయానికి, చేనేత, జౌళి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రతి జిల్లాలోనూ బాలికా హాస్టల్ ఏర్పాటు చేయడానికి కేంద్రం నిర్ణయించడంపై మంత్రి హర్షం వ్యక్తంచేశారు. ఈ హాస్టల్ ఏర్పాటుతో బాలికా విద్యాభివృద్ధికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. రూ.12 లక్షల వరకూ ఆదాయ పన్ను మినహాయింపు, స్టాండర్డ్ డిడక్షన్ రూ.75 వేల వరకూ పెంపుదలతో ఉద్యోగులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. సామాన్య ఉద్యోగికి సైతం రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకూ లబ్ధిపొందుతుందన్నారు. గ్రామీణ మహిళల సాధికారతతో పాటు స్థానిక ఉత్పత్తులకు డిమాండ్ కలిగేలా మండల స్థాయిలో షీ మార్ట్స్ ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. షీ మార్ట్స్ వల్ల గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పనతో ఆర్థిక భరోసా కలుగుతుందని మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు.

**నిధుల రాక క్రెడిట్ సీఎం చంద్రబాబుదే...**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. బడ్జెట్ కు ముందు ఎన్నో పర్యాయాలు ఢిల్లీ వెళ్లి పీఎం నరేంద్రమోడిని, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను, ఇతర కేంద్ర మంత్రులను కలిశారన్నారు. ఆయన కృషి ఫలితమే బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం ఏపీకి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.

**రాయలసీమలో 'బుల్లెట్' పరుగులు**

రాయలసీమలో బుల్లెట్ ట్రైన్లు పరుగులు తీయనున్నాయని మంత్రి సవిత వెల్లడించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

- 231 మందికి రూ2కోట్ల 37 లక్షల73వేల 931 ల చెక్కులను పంపిణీ చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి ఫిబ్రవరి :02:** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 28 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.15,48,425 ల ఆర్థిక చెక్కులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పుట్టపర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు 231 మందికి రూ.2 కోట్ల 37 లక్షల 73 931 రూపాయలను పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ ఇబ్బందుల్లో ఉన్న పేదలను ఆర్థికంగా ఆదుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడు ఆ ఇంటి పెద్ద కొడుకుగా కొంత ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును జీవితాంతం గుర్తుపెట్టుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలను కోరారు. ఆసుపత్రిలో



చికిత్స పొంది లక్షలాది రూపాయలు వెచ్చించి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ఆర్థిక చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీళ్లు ఇవ్వాల్సిందే

- పీఏబిఆర్ కుడికాలువ పరిధిలోని చెరువులన్నింటికీ నీరు ఇవ్వండి
- పీఏబిఆర్ అధికారులతో ఎమ్మెల్యే పరిటాల సునీత
- వారం రోజుల వ్యవధిలో అధికారులతో 2వసారి సమావేశం
- ఎన్ఆర్ఈజీఎస్ పనులపై పంచాయతీ రాజ్ అధికారులతో సమావేశం

**అంకుశం న్యూస్ అనంతపురం ఫిబ్రవరి 2 :** రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరు ఇవ్వాల్సిందేనని అధికారులు అందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రైతుల ఆనందం చూడ్డమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత అన్నారు ఈ సందర్భంగా అధికారులు ఉద్దేశించి పరిటాల సునీత మాట్లాడుతూ.. పీఏబిఆర్ కుడికాలువ పరిధిలోని రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరు ఇవ్వాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులకు సూచించారు. వారం రోజుల



వ్యవధిలో ఆమె పీఏబిఆర్ అధికారులతో 2వ సారి సమావేశమయ్యారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పీఏబిఆర్ ఎస్ఈ, ఏఈలు ఇతర అధికారులు పాల్గొన్నారు. జలశాయం నుంచి కుడికాలువకు నీరు వదిలి 15రోజులు దాటినా సరైన ప్రవాహం లేదని ఎమ్మెల్యే సునీత అన్నారు. చివరి చెరువు నుంచి నీరు నింపుతూ రావాల్సి ఉన్నా.. ఇంత తక్కువ పరిమాణంలో నీరు వదిలితే అన్ని చెరువులకు నీరు ఎప్పుడు అందుతుందన్నారు. గత వారంలో సమావేశం నిర్వహించి నీటి వేగాన్ని పెంచాలని చెప్పామని.. అయినా అంతే పరిమాణంలో నీరు వస్తోందన్నారు. గత కొన్నేళ్లుగా రాప్తాడు నియోజకవర్గంలోని చెరువులకు కుడికాలువ కింద కేటాయించిన నీరు కూడా రావడం లేదన్నారు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లో 50 నుంచి 75శాతం మేర నీరు చెరువులకు ఇవ్వాల్సిందేనన్నారు. దీనిపై అవసరమైతే ఉన్నత స్థాయిలో కూడా మాట్లాడుతామన్నారు. ప్రస్తుతం నీరు ఉన్నా కూడా ఇవ్వలేకపోతే.. రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. సమావేశంలో అధికారులు కూడా నీటి వేగం పెంచేలా చూస్తామని ఎమ్మెల్యే సునీతకు తెలియజేశారు. మరోవైపు నియోజవర్గంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై పంచాయతీ రాజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీల వారిగా ఎన్ని పనులు జరుగుతున్నాయి.. ఎక్కడెక్కడ పెండింగ్, మస్టర్ల సమస్యలు వంటి వాటిపై ఆరా తీశారు. పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే చేపట్టాలని.. కొత్తపనులు చేపట్టడానికి ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు...

## బిక్షాటన చేసి మొక్కుని చెల్లించిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి 02:** కొప్పవరం గ్రామంలో జరుగుతున్న శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవానికి హాజరై జాతర సాంప్రదాయం ప్రకారం బిక్షాటన చేసి మొక్కుని చెల్లించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి.



## చట్ట పరిధిలో సమస్యలు పరిష్కరించండి

- జిల్లా పోలీస్ కార్యక్రమంలో 108 పిటీషన్లు స్వీకరణ
- జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఫిబ్రవరి 2 :** పోలీస్ శాఖ నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిటిషన్లను చట్ట పరిధిలో వెంటనే పరిష్కరించాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారులి ప్రతీ పిటీషనర్ తో ముఖాముఖి మాట్లాడి సమస్యల






పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ జగదీష్ కుటుంబ తగాదాలు, రస్తా వివాదాలు, భార్యాభర్తల కాపురాల ఎడబాటు సమస్యలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందజేతఅనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఈరోజు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (గ్రా+ూా) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జగదీష్ ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటిని తక్షణమే పరిశీలించి చట్టపరిధిలో పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా...ఈ కార్యక్రమానికి హాజరైన పిటిషనర్లు మరియు వారి వెంట వచ్చిన వారికి ఇస్కాన్ సంస్థ వారి సహకారంతో ఉచిత భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. పోలీసు అధికారులు పాల్గొని స్వయంగా వారే భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ప్రజలు జిల్లా పోలీస్ యంత్రాంగానికి మరియు ఇస్కాన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి శ్రీ అశ్విని మణిదీప్ గారు, అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల పవిత్రతకు భంగం కల్గించడం దుర్మార్గం

–తెలుగు యువత అధ్యక్షుడు పంగా రవీంద్రారెడ్డి



**.పోరుమామిళ్ల, జనవరి 02(అంకుశం పత్రిక):** అత్యంత పవిత్ర ప్రసాదమైన తిరుపతి లడ్డులో కల్తీ నెయ్యి వాడి భక్తుల మనోభావాలు దెబ్బతీయడమే కాకుండా మరలా సిట్ క్లీన్ చిట్ ఇచ్చిందని బుకాయించడం, తిరిగి తెలుగుదేశం పార్టీపై ఎదురుదాడి చేయడం సరయిన పద్ధతికాదని, సిగ్గుచేటని కాశినాయన మండల తెలుగు యువత అధ్యక్షుడు పంగా రవీంద్రారెడ్డి వైసీపి నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడుకొండల వెంకన్నతో ఆటలాడొద్దు అన్నారు. చేసిన పాపాన్ని కప్పిపుచ్చుకునేందుకు వైసీపి నేతలు చేస్తున్న ప్రయత్నాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, సరయిన సమయంలో బుద్ధి చెబుతారని రవీంద్రారెడ్డి అన్నారు. తిరుమల కల్తీ లడ్డుపై సాక్షి ఛానల్ ఇచ్చిన క్లీన్ చిట్ ను ప్రత్యేక దర్యాప్తు సంస్థ సిట్ ఇచ్చిందని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. లడ్డుపై సిట్ పూర్తి నివేదిక వస్తే వైసీపీ నాయకుల మైండ్ బ్లాక్ అవుతుంది అన్నారు. తప్పును ఒప్పుగా చిత్రీకరించేందుకు వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేయడం హాస్యాస్పదం అన్నారు. కల్తీ రసాయనాలతో లడ్డూలు తయారుచేసి తిరుమల పవిత్రతకు భంగం కల్గించడమే కాకుండా భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. కొంతమందికి లాభం చేకూర్చేందుకు నెయ్యి కొనుగోలు టెండర్లలో నిభందనల ఉల్లంఘన జరిగింది అన్నారు.ఇది 234 కోట్ల రూపాయల స్కామ్ అన్నారు. నెయ్యి తయారీలో వాడిన కొన్ని కెమికల్స్ అత్యంత ప్రమాదకరం అన్నారు. హైందవ సమాజాన్ని నాశనం చేసేందుకే కొంతమంది పూనుకున్నారని రవీంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోండి

- ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్ అధికారులతో మంత్రి సవిత సమీక్ష



**అంకుశం న్యూస్ పెనుకొండ ఫిబ్రవరి 2:** శ్రీ సత్య సాయి జిల్లాలోని పెనుగొండ నియోజకవర్గంలో గలపెనుకొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఆర్డబ్ల్యూఎస్ (=ఔా) అధికారులతో మంత్రి సవిత సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని పెనుకొండ నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు.గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఎక్కడైనా తాగునీటి ఇబ్బందులు ఏర్పడితే వెంటనే స్పందించి త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. ఆర్డబ్ల్యూ శ్రీనివాస్ 5 మండలాల అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు..అనంతరం పెనుకొండ మున్సిపాలిటీ కమిషనర్తో పాటు ఇతర మున్సిపల్ అధికారులతో మంత్రి సవిత మరో సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, శానిటేషన్ పనుల పురోగతిపై విస్తృతంగా చర్చించారు.మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రతను ఎప్పటికప్పుడు కాపాడాలని, ప్రతి వార్డులో నిరంతర పర్యటనలు నిర్వహించి ప్రజల సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సవిత సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సతీష్ మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## సబ్బెళ్ళ సత్యని సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి 02:** తూర్పుగోదావరి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమితులైన సబ్బెళ్ళ సత్య వెంకట సుధాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులుగా గొలుగూరి సత్యనారాయణ రెడ్డి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.సోమవారం అనపర్తి మండలం రామవరంలో మర్యాదపూర్వకంగా కలిసిన సుధాకర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నేత,సర్పంచ్ గొల్లు హేమ తులసి తదితరులు ఉన్నారు.

# చంద్రన్న చేసిన మంచిని వివరించండి

- నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- 26మందికి రూ.41.95లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత
- గత ప్రభుత్వంలో 10శాతం మందికి కూడా సాయం చేయలేదన్న ఎమ్మెల్యే






**అంకుశం న్యూస్ అనంతపురం ఫిబ్రవరి 2:** ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి బలహీనవర్గాల సంక్షేమము తదితర అంశాలపై ప్రభుత్వం సాధించిన విజయాలు19నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నా.. ప్రజల్లోకి సరిగా తీసుకెళ్లడం లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని మొత్తం 26మందిలబ్దిదారులకు 41లక్షల 95వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 19నెలల కాలంలో 8కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ కింద ప్రజలకు సాయం అందించామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన వారు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో కనీసం 10శాతం మందికి కూడా సాయం అందలేదన్నారు. చాలా మంది కనీసం 20వేలు సాయం చేసినా తమకు ఉపయోగపడుతుందన్న ఆశతో ఉన్నారన్నారు. అందుకే ఇలాంటి వారి కోసం ఎన్ని సార్లైనా ముఖ్యమంత్రి, అధికారుల వద్దకు వెళ్తున్నానన్నారు. అయితే మనం ఇంత పెద్ద ఎత్తున సాయం చేస్తున్నా, గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నా.. దాని గురించి పక్క గ్రామానికి కూడా తెలియడం లేదన్నారు. నాయకులు, కార్యకర్తలతో పాటు సాయం పొందిన వారు కూడా పలువురికి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. మనం సంక్షేమాన్ని, అభివృద్ధిని ఎక్కడా ఆపడం లేదన్నారు. అయితే నాయకులు, కార్యకర్తలు దానిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనే వెనుకబడ్డారన్నారు. ఇక నుంచి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త దీని మీద దృష్టి సారించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...

# అనంతలో వైయస్సార్సీపీ భారీ ర్యాలీ

- అంబటి రాంబాబు, జోగి రమేష్ లపై దాడులపై నిరసన
- బీసీ నేతలపై దాడులు చేయడం తగదు
- బీసీ పార్టీ అని చెప్పుకుంటూ బీసీలకే వెన్నుపోటు
- వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ జిల్లా పరిషత్ చైర్మన్ బోయగిరిజమ్మ






**అంకుశం న్యూస్ అనంతపురం, ఫిబ్రవరి 02 :**రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అరాచక పాలన కొనసాగుతున్నదనితెలుగుదేశం పార్టీ నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు అంబటి రాంబాబు, జోగి రమేష్ లపై దాడులు చేయడం తగదని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ అన్నారు . మాజీ మంత్రులు పైన జరిగిన దాడులపై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలోని జ్యోతిబాపూలే విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వంలో బీసీలపై దాడులు అధిగమయ్యాయన్నారు. బీసీ నేతలపై జరిగిన దాడులను భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ చేస్తున్న అరాచకాలు, అత్యాయత్నాలు, భౌతిక దాడులను రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిలు గమనించి వెంటనే టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. గతంలో రాజులు పరిపాలన చేతకాక ప్రజలను ఇబ్బంది పెడుతున్న సమయంలో ఇలాంటి దాడులు చేసే వారిని గుర్తు చేశారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగుతోంది అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతిపక్ష నాయకులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకు, నాయకులు, కార్యకర్తలకు రక్షణ కరువైందని.. అలాంటిది సామాన్య ప్రజలకు ఏ విధంగా రక్షణ ఉంటుందో మీరే ఆలోచించుకోవాలన్నారు. మాజీ మంత్రులపై దాడులు, ఇళ్ళను తగలబెట్టడం, భౌతిక దాడులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తలవంచుకునే విధంగా పరిపాలన కొనసాగిస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి పాలన అందించాల్సి ఉంది పోయి.. రాక్షస పాలన కొనసాగిస్తుందన్నారు. రెడ్ బుక్ స్టార్ లోకేష్.. మీ ప్రభుత్వంలో మీరు ఎన్ని దాడులు చేసిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా భయపడే ప్రసక్తే లేదని, అది గుర్తుపెట్టుకోవాలని తెలియజేశారు. బీసీ నేతలపై ఇలాగే దాడులు కొనసాగిస్తే తాము కూడా ఉద్యమించే రోజులు తొందరలోనే వస్తాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.
అనంతరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులపై టీడీపీ నేతలు చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు నాయుడుకి వయసు పెరిగినా.. బుద్ధి రాలేదని, డైవర్షన్ పాలిటిక్స్ చేసేదాంట్లో దిట్టగా మారారు అన్నారు. దాడులు ఇలాగే కొనసాగిస్తే చూస్తూ ఊరుకోమని ఈ సందర్భంగా హెచ్చరించారు.

అనంతరం మేయర్,డిప్యూటీ మేయర్ లు వసీం, వాసంతి సాహిత్య మాట్లాడుతూ.. 77 ఎల్ల స్వతంత్ర భారతంలో బీసీలకు రక్షణ కరువైందని, తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. మంచి పరిపాలన అందించమని చెప్పిన ఇలాంటి దాడులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళ నేతల పైన కూడా దాడులు చేయడం ఏంటని, అధికారం ఇచ్చింది మంచి పరిపాలన అందించాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని ఎంచుకున్నారన్నారు. మంచి పాలన అందిస్తే మేమే స్వాగతిస్తామని తెలియజేశారు. .
ఈ కార్యక్రమంలో వెన్నపూస రవీంద్రారెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి, చింత సోమశేఖర్ రెడ్డి, ఆలుమూరు శ్రీనివాస్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలు నాయకులు సాకే చంద్ర, ఓబిరెడ్డి, రిలాక్స్ నాగరాజు, అమర్నాథ్ రెడ్డి, శ్రీదేవి, సైపుల్లా బేగ్, నరసింహులు, పామిడి వీరాంజనేయులు, చింతకుంట మధు, గోగుల పుల్లయ్య, నదీమ్ అహ్మద్, సంపంగి రామాంజనేయులు, సాకే చంద్రలేఖ, సగర నవీన్, ఉమ్మడి మదన్మోహన్ రెడ్డి, కాగజ్ఘర్ రిజ్వాన్, అనిల్ కుమార్ గౌడ్, సగర నవీన్, రాధాకృష్ణ, చంద్రగిరి రాధా యాదవ్, మాలపాటి శ్రీనివాసులు, జానీ, అమర్ నాథ్, కట్టుబడి తనిషా, థామస్, కుల్లాయప్ప, వేముల నదీమ్ అహ్మద్, దామోదర్ రెడ్డి, రామ్మోహన్ గౌడ్, అమర్, చంద్ర, శేఖర్, చంద్రాయుడు, రమేష్, బాలాజీ, ఫని, వంశీ, హిదయతుల్లా, వెంకటేష్, బాబా సలామ్ ఆసిఫ్, నరేంద్ర, విష్ణువర్ధన్, హనుమంత రెడ్డి, భాస్కర్ రెడ్డి, శేఖర్, బెస్త వెంకటేష్, అప్పి, దాదు, ప్రభాకర్, పోతురాజు, చెన్నారెడ్డి, కైలాష్, వినీత్, బండారు శోభ, శోభ బాయి, కుళ్లాయి స్వామి, లబ్బే రాఘవ, భారతి తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత విద్యా విలువలు కాపాడండి!



**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి2:** ధర్మవరం కె. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం ఇంటర్ విద్యార్థిణి లకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చేర్పించాలని కోరుతూ స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రభుత్వ కళాశాల లో చదవడం వలన తల్లి తండ్రులకు ఫీజుల బెడద ఉండదని ప్రస్తుతం కార్పొరేట్ కాలేజీల కంటే ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఉన్నత విద్య నేర్చుకోవడానికి ఎంతో మంది ఇష్ట పడుతున్నారని, కనుక విలువలు నేర్పించే ప్రభుత్వ విద్య నభ్యసించాలని ధర్మవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారు కోరారు

ఈ కార్యక్రమం లో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ హుమీరానుయుమ్ ఎస్. షామివుల్లా, ఏ. కిరణ్ కుమార్, బి. గోపాల్ నాయక్, బి. ఆనంద్, బి. మీనా, పెద్దన్న, రామాంజుల రెడ్డి, మల్లికార్జున, ఇక్రంబాషా తదితరులు పాల్గొన్నారు

# అనంత జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు.

- అనంతపురం జిల్లా పరిధి లో ఒక నెల రోజుల పాటు పోలీస్ చట్టం అమలు.
- అనంత ఎస్పీ పి.జగదీష్



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఫిబ్రవరి 2 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఒక నెల రోజులపాటు పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు ప్రజలందరూ సహకరించాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ కోరారు. జిల్లా పరిధిలో వివిధ రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు ఒకే సమయంలో లేదా ఒకే ప్రదేశంలో ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించే అవకాశాల వల్ల శాంతి భద్రతలకు భంగం కలిగే పరిస్థితులు ఏర్పడే అవకాశమున్నందున, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఈ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

ఈ ఉత్తర్వుల ప్రకారం, 01-02-2026 నుండి 28-02-2026 వరకు (ఒక నెల కాలవ్యవధి) అనంతపురం జిల్లా పరిధిలో ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించడంపై నియంత్రణలు అమల్లో ఉంటాయి. అని జిల్లా ఎస్పీ అన్నారు. ప్రజా ప్రదేశాల్లో ఏదైనా సభ లేదా ఊరేగింపు నిర్వహించదలచిన పక్షంలో, ముందస్తుగా సంబంధిత అధికారుల నుండి లిఖితపూర్వక అనుమతి తప్పనిసరిగా పొందవలసి ఉంటుంది. దరఖాస్తులో సభ/ర్యాలీ నిర్వహించే ప్రదేశం, సమయం తదితర వివరాలు స్పష్టంగా పేర్కొనాలి. అని జిల్లా ఎస్పీ పి జగదీష్ కోరారు. పరిస్థితులనుబట్టి మంజూరు చేసిన అనుమతిని ఎప్పుడైనా రద్దు చేసే హక్కు పోలీసు శాఖకు ఉంటుంది. అయితే, వివాహాలు, అంత్యక్రియలు మరియు వాటికి సంబంధించిన కార్యక్రమాలకు ఈ ఉత్తర్వులు వర్తించవు.

ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై పోలీస్ యాక్ట్ 1861 మరియు ఇతర వర్తించే చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రజలు, సంఘాలు, సంస్థలు ఈ ఉత్తర్వులను గౌరవించి పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ పి జగదీష్ కోరారు

## తెలుగుదేశం పార్టీఎవరికీ నష్టం జరగనివ్వదు

అర్బన్ నియోజకవర్గ క్లస్టర్లతో టిడిపి జోన్-5 ఇంచార్జ్ కోవెలమూడి నాని
ఎమ్మెల్యే దగ్గుపాటితో కలిసి విజయవాడలో నానితో భేటి అయిన క్లస్టర్లు



**అంకుశం న్యూస్ అనంతపురం ఫిబ్రవరి 2:** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని పరిణామాలను తెలుగుదేశం పార్టీ అధిష్టానం పరిశీలిస్తోందని.. ఎవరికీ ఇబ్బందులు రానివ్వమని జోన్-5 ఇన్ ఛార్జి కోవెలమూడి నాని (రవీంద్ర) అన్నారు. విజయవాడలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ క్లస్టర్లు ఎమ్మెల్యే దగ్గుపాటి కలిసి భేటి అయ్యారు. ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలు, వారి ఇబ్బందులను నాని దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో సమస్యల్ని వివరించారు. అన్ని అంశాలు పరిశీలిస్తున్నామని ఈ సందర్భంగా నాని వ్యాఖ్యానించారు. పార్టీకి, కార్యకర్తలకు ఎలాంటి కష్టం రానివ్వకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటితో నాని ప్రత్యేకంగా భేటి అయి.. పలు అంశాల గురించి చర్చించుకున్నారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి సీనియర్ నాయకుడు, జానపద అకాడమీ మాజీ చైర్మన్ పొట్లూరి హరికృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ లు రాజారావు, సాకే లక్ష్మీనరసింహ, కాయగూరల శ్రీధర్, వన్నురప్ప, గోపాల్ గౌడ్, దలవాయి వెంకటనారాయణ, చేపలహరి, కృష్ణం రఘు, పొట్లూరి కేశవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వై. ఎస్ షర్మిలరెడ్డి సత్యసాయి జిల్లా పర్యటనను జయప్రదం చేయండి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్..పిలుపు



**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 2:** జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లోక్ సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారి ఆదేశాల మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీమతి షర్మిల రెడ్డి గారు తలపెట్టిన కార్యక్రమం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పతకం పరిరక్షణ యాత్ర లో భాగంగా ఈనెల 4 వ తేదిన షర్మిల రెడ్డి గారి పర్యటన ధర్మవరం నియోజకవర్గం లో ముస్టురు నందు మరియు కొత్తచెరువు జరగబోయే బహిరంగ సభలో పాల్గొంటున్నారు కావున ఈకార్యక్రమం దిగ్విజయం చేయవలసిందిగా కోరుకుంటున్నాను ఎందుకంటే భారతదేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ 2006లో మన నాయకుడు స్వర్గీయ ఎతీ వైస్సార్ గారు ప్రవేశ పెట్టిన కార్యక్రమం MGNREGS ఇది దేశానికే తలమణికంగా పెదప్రజల జీవితాన్నే మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ కానీ MGNREGS పట్ల బీజేపీ వైఖరి నశించాలి రాష్ట్ర ప్రభుత్వాలమీద 40%ఆర్థికబారం మోపి ప్రజలను ప్రభుత్వాలను అందకారం లోకి తోస్తూ ఆర్థిక సంక్షోబాన్ని సృష్టిస్తోంది విధి విధానాలు లేకుండా పతకాల రూపకల్పనతో విధ్వంసకర పరిపాలన చేస్తోంది కావున ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి మరియు రాహుల్ గాంధీ గారు చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలబడాలని కోరుకుంటున్నాను.. ఈకార్యక్రమంలో ధర్మవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రాజశేఖరరెడ్డి గారి అభిమానులు పాల్గొనవలసినదిగా కోరడమైనది.

## అనాధ ఆశ్రమం లో అన్నదానం



**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 2:** ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో పట్టణ శివా నగర్ కి చెందిన శ్రీ మతి పి. చంద్రిక శశి కుమార్ దంపతుల వివాహ వార్షికోత్సవశీ సందర్భంగా సోమవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో పి. నాగార్జున, సురేంద్ర శ్రీ మతి లక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కేంద్ర సేవా కార్యక్రమం! లో పాల్గొన్న మహిళా ఎస్ ఐ ఉమాదేవి




**అంకుశం. న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 2:** ధర్మవరం పరమయోగి వెంకటరమణా చార్య గురువు ట్రస్ట్ 14 వ ఆరాధన ఉత్సవశీ సందర్భంగా సంస్థ అధినేత ముక్తేశ్వరి మాతాజీ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమం లో ముఖ్య అతిధిగా ధర్మవరం వన్ టౌన్ మహిళా ఎస్ ఐ ఉమాదేవి పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో ఇంకా అశోక్ కుమార్, రామాంజునేయాచారి, మల్లికార్జున, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, ఫిబ్రవరి 2:** పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రజల సంతృప్త స్థాయి పెరిగేలా త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం



కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు... ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్, డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు.శ్రీ ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 203 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.

## అంబటి కుటుంబ సభ్యులు నిలదీయాల్సింది జగన్నే - మంత్రి నిమ్మల రామానాయుడు



**(అంకుశం, అమరావతి, ఫిబ్రవరి 2):** తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారాన్ని డైవర్ట్ చేయడానికే అంబటి రాంబాబును వైకాపా అధినేత జగన్ పావులా వాడుకున్నారని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. ఈ విషయంలో అంబటి కుటుంబ సభ్యులు, సానుభూతి పరులు జగన్ను నిలదీయాలన్నారు. కాపులను ఓటు యంత్రాలుగానే ఆ పార్టీ వాడుకుంటోందని మండిపడ్డారు. కాపు రిజర్వేషన్ను జగన్ రద్దు చేస్తున్నప్పుడు అంబటి నోరెత్తలేదని విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో నిమ్మల మీడియాతో మాట్లాడారు. ముద్రగడ పద్మనాభ రెడ్డి అని పేరు పెట్టుకున్న వ్యక్తికి ఇవాళ కాపుల గురించి లేఖ రాసే అర్హత ఎక్కడుంది? చంద్రబాబు తల్లిదండ్రులను ఉద్దేశించి నోరు పారేసుకుంటున్న అంబటికి అతని కుటుంబసభ్యులు ఆరోజే తప్పని ఎందుకు చెప్పలేకపోయారు? కులాలను రెచ్చగొట్టి చిచ్చుపెట్టేందుకే వైకాపా కులం కార్డులు తీస్తోంది. కాపుల సంక్షేమం, భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే ముడిపడి ఉన్నాయని చరిత్ర చెప్తోంది అని నిమ్మల రామానాయుడు అన్నారు.